RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 210 సోమవారం మే 26 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## చౌడాలమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి

-చౌడాలమ్మ తల్లి ఆశీస్సులతో యాదవులు పడి పంట లతో సంతోషంగా ఉండాలి
-ప్రతిష్ట మహోత్సవనికి 50,000 రూపాయల విరాళం ఇచ్చిన
-వంగ రాజేశ్వర్ రెడ్డి





మనప్రజాప్రతినిది//సిద్దిపేట రూరల్ మే26: సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఆదివారం రోజున యాదవుల ఆరాధ్య దైవమైన చౌడాలమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఈ రోజు గంగ పూజ,పుట్టకు ధనిపోయుట, స్థాపిత దేవతాపూజ,హెూమం,గంగ బోనం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పుల్లూరు యాదవ కులస్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఒగ్గు కళాకారులతో ఘనంగా స్వాగతం పలికారు.చౌడాలమ్మ తల్లి నీ దర్శించుకోనీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....చౌడాలమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవంలో నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది.చౌడాలమ్మ తల్లి ఆశీస్సులతో యాదవుల పడి పంటలతో సంతోషంగా ఉండాలి,యాదవులకు.నా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయి.యాదవుల ఐక్యత ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఏది ఏమైనా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ నేను చౌడాలమ్మ దేవి దీవనలతో ముందు ఉంటానని తెలిపారు. 50,000 రూపాయల విరాళం ఇచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డి కి యాదవకులస్తులు ధన్యవాదములు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంచం లత వెంకట్ యాదవ్,యాదవ సంఘం అధ్యక్షులు ఉడుత కనకయ్య, ఉపాధ్యక్షులు మల్లేశం,తాటికొండ యాదయ్య,బొంగు రాములు,కొమ్ము కుంటయ్య, బక్కి మల్లయ్య,కుంచం బాలయ్య,కుంచం మల్లయ్య,శ్రీను, ఉడుత మహేష్,సీత మనీష్,బొంగు రాజు,సంఘం సభ్యులు,యువత పాల్గొన్నారు.

## రాజకీయపరంగా నింద మోపడం సరికాదు



మనప్రజాప్రతినిధి//భూంపల్లి అక్బర్ పేట: నీన్నటి రోజు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్.శ్రీ.బక్కి వెంకటయ్య ఇచ్చిన ప్రసంగాని ఉద్దేశించి రాజకీయపరంగా నింద మోపడం సరికాదు.ఒకవేళ నిజంగానే ఆ భూములు ఎస్సీ,ఎస్టీ లకు సంబంధించినవి అయినట్లయితే,భూములకు సంబంధించిన వారు ఎవరైతే ఉన్నారో వారు ఎస్సీ,ఎస్టీ కమిషన్ కార్యాలయం లో ఒక వినతిపత్రాన్ని ఇప్పించండి, తదుపరి కేసు వివరాలను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ అధికారిక యంత్రంగానికి అప్పగించి దర్యాప్తు చేయించి, బాధితులకు న్యాయం చేస్తాము.అంతేకానీరాజకీయంలోకి లాగి, దుర్బుద్ధితో చెడు పేరు తీసుకురావాలని ఇకముందు ప్రయత్నాలు చేస్తే ఎవరైనా సరే సహించేది లేదు.

## అక్రమంగా భూమి కబ్జా




మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి: అక్బర్ పేట భూపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి లొ 294 సర్వే నెంబర్ అక్రమనికి గురైన అసైడ్ భూమినీ లీజు పేరుతో పట్టగా మార్చుకున్న వారి నుండీ మ భూమిని కాపాడి మాకు ఇప్పించగలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల

### ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు


సదాశివపేట, మే 24, ( మన ప్రజా ప్రతినిధి పత్రిక ): ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం. ఈరోజు సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు గత 5రోజులుగా సెయింట్ ఆంథోని పాఠశాలలో శిక్షణా నిర్వహించడం జరిగిందని, శిక్షణా ముగింపు కార్యక్రమంలో టీచర్స్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో నూతన అంశాలు నేర్చుకున్నామని, నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి, పాఠశాలలో గుణాత్మక, నిర్మాణాత్మక విద్యను విద్యార్థులకు అందించేందుకు నిరంతరం చేస్తామని తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు యూసుఫ్, మల్లేశం,అబ్దుల్ కలాం, సురేష్, ప్రవీణ్ కుమార్, మహేష్,టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## వరంగల్ జిల్లాలో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అవినీతి తిమింగలం





మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ : ప్రభుత్వ అధికారిగా రెవెన్యూ శాఖలో ఆ తహశీల్దార్ ను అవినీతి తిమింగలంతో పోల్చవచ్చు ఆ తహశీల్దార్ ఎక్కడ విధులు నిర్వహించినా తనకు కావాల్సింది ఇస్తే ఎలాంటి అక్రమాలనైనా చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. ప్రస్తుతం వరంగల్ జిల్లా లోని ఓ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సదరు అధికారి గతంలో నగర పరిది మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం. గతంలో తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో సదరు తహశీల్దార్ చేసిన తప్పులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు పదుల సంఖ్యలో ఇప్పటికీ అదే కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా ఈ అధికారి ఓ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించిన కాలంలో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమాలకు పాల్పడిన సదరు తహశీల్దార్ ఓ భూమికి సంబంధించిన పాస్ బుక్ లు జారిచేయడం కోసం చనిపోయిన వ్యక్తులనే సాక్ష్యులుగా సంతకాలు కూడా పెట్టించడం గమనార్హం. అవినీతి తిమిలంగా మారిన అధికారి సదరు అధికారి ఎక్కడ విధులు నిర్వహించినా అందినకాడికి దండుకొని అక్రమాలకు పాల్పడే సదరు తహశీల్దార్ పై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి గతంలో మండలాల్లో ఈయన విధులు నిర్వహించిన కాలంలో జరిగిన పనుల పాస్ బుక్ లు, తదితరులపై క్షుణ్ణంగా తనిఖీ చేస్తే తహశీల్దార్ బండారం బయటపడే అవకాశం ఉందని సమాచారం. తదుపరి వివరాలు మరో




## సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మనప్రజాప్రతినిధి//చేగుంట మే 25: చేగుంట మండల కేంద్ర పరిదిలోని చందాయిపేట్ గ్రామం మెదక్ పార్లమెంట్ సభ్యులు, మాధవనేని రఘునందన్ రావు ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చాకలి అశోక్. 60000 రూపాయలు, కురుమ కొమురయ్యకు 15500 రూపాయలు చెక్కులను బిజెపి నాయకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి జూకంటి శోభన్, బూత్ అధ్యక్షులు బండ శ్రీనివాస్, బుద్ద రమేష్, జనరల్ సెక్రెటరీలు శిల బాలేష్, మధు, సీనియర్ నాయకులు. ఆనందాస్ ఆంజనేయులు, బుర్ర సత్యనారాయణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో రుగ్మతలను రూపుమాపాలి



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ : -హనుమకొండ అదనపు కలెక్టర్ మేన శ్రీను -'కలం ధార' పుస్తక ఆవిష్కరణసమాజంలో రుగ్మతలను రూపుమాపడంలో కవుల పాత్ర కీలకంగా ఉండాలని హనుమకొండ అదనపు కలెక్టర్, డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను అన్నారు. ఆదివారం హన్మకొండ పట్టణంలోని లస్కర్ బజార్ లో గల ప్రభుత్వ ప్రాక్టీసింగ్ స్కూల్ లో హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ వాసి నక్క కుమారస్వామి రాసిన 'కలం ధార పుస్తక ఆవిష్కరణ'సభ జరిగింది. కార్యక్రమానికి తెరసం అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మేన శ్రీను మాట్లాడుతూ సమాజానికి కవి, రచయిత ఒక ప్రతిభింబంగా, ఒక చైతన్యవంతమైన మార్గదర్శిగా, సామాజిక మార్పుకు ఒక ప్రేరణగా పనిచేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్, గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను,'కలం ధార'పుస్తక రచయిత నక్క కుమారస్వామి, విశ్రాంత ఆచార్యులు బన్న ఐలయ్య, కవులు వల్లంపట్ల నాగేశ్వర్ రావు,డాక్టర్ దేవులపల్లి ప్రవీణ్, మహ్మద్ సిరాజొద్దీన్,బిల్ల మహేందర్, నాగబెల్లి జితేందర్ సామ్రాట్,టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.